క్లుప్తంగా

వ్యవసాయ రంగానికి విద్యుత్ అంతరాయం

వర్ధన్నపేట : మండలంలోని దమ్మన్నపేటలో మూడు రోజులుగా వ్యవసాయ ఫీడర్ ద్వారా సుమారు 20 ట్రాన్స్‌ఫార్మర్లకు సరఫరా అయ్యే విద్యుత్ నిలిచి పోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. శుక్రవారం వర్షం కురవక పోవడంతో బురద దుక్కులు దున్నుకునే అవకాశం లేకుండా పోయిందని వాపోతున్నారు. ఈ విషయంపై ఏడీఈ ప్రశాంత్‌ను వివరణ కోరగా మూడు రోజులుగా వర్షం కురుస్తుండడంతో ఎక్కడ లైన్ ఫెయిల్ అయిందో సిబ్బంది గుర్తించలేక పోయారని, ప్రస్తుతం అదే పనిలో ఉన్నారని త్వరలో విద్యుత్ సరఫరా పునరుద్ధరిస్తామని అన్నారు.

అవగాహన



నర్సంపేట రూరల్ : సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో జిల్లా అధికారుల ఆదేశాల మేరకు నర్సంపేట మండల తహసీల్దార్ కార్యాలయంలో ఎల్రక్టానిక్ ఓటింగ్ మిషన్‌పై శుక్రవారం ఆర్ఐ రజాక్ ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో వీఆర్ఏలు, బీఎల్ఓలు తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం



సంగెం : మండలంలోని తిమ్మాపూర్ గ్రామానికి చెందిన నంగునూరి యాదగిరి ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి మృతి చెందాడు. కాగా శుక్రవారం స్నేహమిత్ర సంఘం సభ్యులు యాదగిరి కుమారుడు అశోక్‌కు రూ.5వేల ఆర్థికసాయం అందజేశారు. మెంతుల నాగరాజు, పోశాల రాజేష్, కాల్వ అశోక్, రాజ్‌కుమార్, గణేష్, వంశీ, రాజు, రమేష్, రాంబాబు, సుమన్ తదితరులు పాల్గొన్నారు.

పర్వతగిరిలో..

పర్వతగిరి : మండలంలోని చింతనెక్కొండకు చెందిన దుగ్యాల వెంకటేశ్వర్‌రావు విశ్వేశ్వర పరపతి సంఘం సభ్యుడు ఇటీవల మృతి చెందాడు. కాగా సంఘం సభ్యులు శుక్రవారం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.10వేల ఆర్థిక సాయం అందజేశారు.

జీపీ భవనం ప్రారంభం



చెన్నారావుపేట : మండలంలోని కాల్‌నాయక్ తండాలో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాన్ని జెడ్పీ ఫ్లోర్ లీడర్ పెద్ది స్వప్న, సర్పంచ్ బాదావత్ రజిత, వీరన్న నాయక్ శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తండా ప్రజలకు సేవలు అందించడానికి ఈ భవనం ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

చెరువులకు జలకళ

నర్సంపేట రూరల్ : భారీ వర్షాలకు మాదన్నపేట చెరువులో నీటిమట్టం 16 ఫీట్లకు చేరింది. మరో ఫీట్లు నీళ్లు వస్తే చెరువు అలుగు పడే అవకాశం ఉంది. భారీగా వరద నీరు వచ్చి చేరుతుండడంతో చెరువు నిండుకుండలా మారింది. దీంతో ఆయకట్టు రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

దుగ్గొండిలో 99.4 మిల్లీమీటర్ల వర్షపాతం

దుగ్గొండి : మండలంలో శుక్రవారం అత్యధికంగా 99.4మిల్లీమీటర్ల వర్షపాతం నమోదయింది. చెరువులు, కుంటల్లోకి భారీగా నీరు చేరడంతో జలకళను సంతరించుకున్నాయి. పొనకల్ పెద్ద చెరువు, కొత్త చెరువు, మల్లంపల్లి పెద్ద చెరువు మత్తడి పోస్తున్నాయి.

ఆర్డీఓను కలిసిన ప్రజాప్రతినిధులు



ఖానాపురం : నర్సంపేట ఆర్డీఓగా బాధ్యతలు స్వీకరించిన కృష్ణవేణిని ఖానాపురం మండల ప్రజాప్రతినిధులు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పూలబొకే అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఎంపీపీ వేములపల్లి ప్రకాశ్‌రావు, బత్తిని శ్రీనివాస్‌గౌడ్, సర్పంచ్‌లు తదితరులు పాల్గొన్నారు.

విజయవంతం చేయాలి

పరకాల: ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ సాధన కోసం ఆగస్టు రెండో వారంలో హైదరాబాద్‌లో నిర్వహించనున్న మాదిగల విశ్వరూప మహాసభను విజయవంతం చేయాలని ఎంఎస్ఎఫ్ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, బొచ్చు తిరుపతి మాదిగ పిలుపునిచ్చారు. పరకాల అమరధామం పార్క్‌లో శుక్రవారం నిర్వహించిన సమావేశంలోవారు మాట్లాడారు.

నల్లబెల్లి: మత్తడి పోస్తున్న వెంకటపాలెం చెరువు



వర్ధన్నపేట: చెరువును తలపిస్తున్న పంట పొలం



నల్లబెల్లి: రంగయ్య చెరువు వద్ద తహసీల్దార్



మత్తడి పోస్తున్న చెరువులు

ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో చెరువులు, కుంటలు నిండి మత్తళ్లు పోస్తున్నాయి. వాగులు పరవళ్లు తొక్కుతున్నాయి. నర్సంపేట పట్టణంలోని సర్వాపురం గ్రామంలో రెండిళ్లు, పూరి గుడిసె నేలవాలింది. ఇంట్లో ఎవరు లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. మత్తళ్ల వద్ద ప్రజలు చేపలు పడుతు సందడి చేశారు. వర్ధన్నపేట మండలంలోని కదారిగూడెంలో వర్షాలకు పంట పొలాలు నీట మునిగాయి.

– సాక్షి నెట్‌వర్క్



పర్వతగిరి: మత్తడిపోస్తున్న పోలుకమ్మ చెరువు



నర్సంపేట రూరల్: కూలిన గుడిసె వద్ద బాధితులు



నల్లబెల్లి: కూలిన ఇంటిని పరిశీలిస్తున్న ఆర్ఐ



సంగెం: మత్తడి పోస్తున్న రాళ్ల మాటు

కనీస వేతనం అమలు చేయాలి



నెక్కొండ: సమ్మెలో పాల్గొన్న జీపీ కార్మికులు



నల్లబెల్లి: దీక్ష చేస్తున్న కార్మికులు

నల్లబెల్లి : కనీస వేతన చట్టాన్ని అమలు చేస్తూ గ్రామపంచాయతీ కార్మికులకు రూ.19,500 వేతనం చెల్లించాలని తెలంగాణ గ్రామ పంచాయతీ ఉద్యోగ, కార్మిక సంఘం మండల అధ్యక్షుడు ఎండీ యాకుబ్ పాషా డిమాండ్ చేశారు. స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో జీపీ కార్మికులు చేస్తున్న సమ్మె శుక్రవారం 16వ రోజుకు చేరుకుంది. సమ్మెలో మండల ఉపాధ్యక్షుడు గుగ్గిళ్ల వెంకటేశ్వర్లు, నాయకులు రాజు కుమార్, ఆసం రవి, గుగులోత్ రాజు, జాటోత్ సాంబయ్య, కూచన కిషన్, సాద వెంకటస్వామి, పులి చక్రపాణి, గడ్డమీది తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

ఒంటి కాలిపై నిల్చుని నిరసన

సంగెం : జీపీ కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మెలో భాగంగా శుక్రవారం ఒంటి కాలిపై నిల్చొని నిరసన వ్యక్తం చేశారు. మండల అధ్యక్షుడు రమేష్, మండల కారోబార్, సిబ్బంది జేఏసీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రూ.10లక్షలు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలి

దుగ్గొండి : జీపీ కార్మికులు ప్రమాదవశాత్తు మరణిస్తే రూ.10లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని ఎంసీపీఐ(యు) డివిజన్ కార్యదర్శి ఎండీ.రాజాసాహెబ్ అన్నారు. మండల పరిషత్‌కార్యాలయం ఆవరణలో జీపీ కార్మికులు చేపట్టిన సమ్మె శుక్రవారం 16వ రోజుకు చేరుకుంది. వీరికి ఎంసీపీఐ పార్టీ నాయకులు సంఘీభావం తెలిపి మద్దతు ప్రకటించారు. కుసుంబ బాబురావు, నాగెల్లి కొంరయ్య, ఎల్లబోయిన రాజు, దొనికెల మాధవులు, బత్తిని కుమారస్వామి, గీసపాక కొంరయ్య, పేరబోయిన ఐలోని, జీపీ కార్మికులు రాజాలు, రమేష్, రాజేందర్, రాజు, క్రిష్ణమూర్తి, స్వామి, భగవాన్‌రెడ్డి, యాకయ్య పాల్గొన్నారు.

ఖానాపురంలో..

ఖానాపురం : గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని సర్పంచ్ శాఖమూరి చిరంజీవి డిమాండ్ చేశారు. ఈ మేరకు మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో జీపీ కార్మికులు చేపట్టిన సమ్మె శుక్రవారం కొనసాగగా సర్పంచ్ సంఘీభావం తెలిపారు.కార్యక్రమంలో



దుగ్గొండి: జీపీ కార్మికులకు సంఘీభావం తెలుపుతున్న ఎంసీపీఐ నాయకులు



సంగెం: ఒంటి కాలిపై నిల్చొని నిరసన తెలుపుతున్న కారోబార్లు, సిబ్బంది

కార్మిక జేఏసీ అధ్యక్షుడు యాకయ్య, ఉస్మాన్, బిక్షపతి, యాకుబీ, శాంతమ్మ, సాంబయ్య, ఐలయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగ భద్రత కల్పించాలి

నెక్కొండ : చాలీచాలని వేతనాలతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న గ్రామ పంచాయతీ మల్టీ పర్పస్ వర్కర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలని పంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ మండల అధ్యక్షుడు భూక్యా నరేష్ డిమాండ్ చేశారు. స్థానిక అంబేడ్కర్ సెంటర్‌లో చేపట్టిన జీపీ కార్మికుల సమ్మె శుక్రవారం 16వ రోజు చేరింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పంచాయతీ కార్మికుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరారు. సంఘం ఉపాధ్యక్షుడు ఈదునూరి సాయిలు, నాయకులు వీరస్వామి, శివరాజు, శ్రీనివాస్, సతీష్, రవి, వెంకటేశర్లు, ఉపేంద్ర, లక్ష్మి, హైమా, రాధిక, స్వరూప, సుజాత, సూరమ్మ, సబిత, లచ్చమ్మ పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

చెన్నారావుపేట : తమ న్యాయమైన సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని గ్రామపంచాయతీ కార్మికుల సంఘం మండల అధ్యక్షుడు దూడయ్య డిమాండ్ చేశారు. సురేష్, పాషా, సురేందర్, సాంబయ్య, రాజు తదితరులు ఉన్నారు.

జాగ్రత్తగా సవరణ చేపట్టాలి



ఖానాపురం : ఓటరు జాబితా సవరణను జాగ్రత్తగా చేపట్టాలని జిల్లా నోడల్ ఆఫీసర్ బాలకృష్ణ, తహసీల్దార్ సుభాషిణి సూచించారు. ఈ మేరకు మండల కేంద్రంలో ఓటరు జాబితా సవరణపై బీఎల్ఓకు శుక్రవారం అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సవరణ సమయంలో తప్పులు లేకుండా చేపట్టాలన్నారు. సవరణపై ప్రతీ ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఈ అవగాహన సదస్సులో డిప్యూటీ ఎస్ఓ వెంకట్‌రావు, ట్రెయినర్లు రమేష్, కిరణ్, ఆర్ఐ సత్యనారాయణ పాల్గొన్నారు.

'సర్వే చేయని సిబ్బంది'

వర్ధన్నపేట : మండలంలోని ఇల్లందకు చెందిన రైతు నాంపెల్లి కుమారస్వామి తన వ్యవసాయ భూమిలో హద్దు రాళ్లు సరిగా లేకపోవడంతో సర్వే చేయడానికి మీసేవాలో దరఖాస్తు చేసుకున్నాడు. కాగా సర్వేయర్ కొన్ని నెలల క్రితం సర్వే చేసేందుకు వచ్చి నంబరు రాళ్లు సరిగా లేవని సర్వే చేయడం కుదరదని చెప్పిందన్నాడు. దీంతో రైతు తీవ్ర కుమారస్వామి తీవ్ర ఆవేదనకు గురయ్యాడు. రైతు కుమారస్వామి ఆరోపణపై తహసీల్దార్‌ను వివరణ కోరగా సర్వేయర్ గీతకు పనిభారం ఉందని, ఆలస్యం కాగానే రైతులు నిరాధారణమైన ఆరోపణలు చేసే అవకాశం ఉందన్నారు. ఈ విషయాన్ని రైతు సైతం తన దృష్టికి తీసుకురాలేదని వివరించారు. సమగ్రంగా విచారణ చేపట్టి ఆరోపణ నిజమని తేలితే చర్యలు తీసుకుంటామని వివరించారు.



చలాన్ చూపిస్తున్న కుమారస్వామి

రైతులు పండ్ల తోటలు పెంచాలి



గీసుకొండలో మాట్లాడుతున్న ఎంపీడీఓ వీరేశం



ఖానాపురం: మాట్లాడుతున్న ఎంపీపీ ప్రకాశ్‌రావు

గీసుకొండ : మండలంలోని చిన్న, సన్నకారు రైతులు ఉపాధి హామీ పథకం ద్వారా పండ్ల తోటల పెంపకం చేపట్టి ఆర్థికంగా ఎదగాలని ఎంపీడీఓ ఎన్.వీరేశం అన్నారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో పండ్ల తోటల పెంపకంపై వ్యవసాయశాఖ ఏఈఓలు, ఉపాధి హామీ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఐదు ఎకరాల లోపు భూమి, జాబ్ కార్డు ఉన్న రైతులు ఉపాధి హామీ ద్వారా పండ్ల తోటల పెంపకానికి ముందుకు వచ్చే విధంగా సంబంధిత శాఖల వారు కృషి చేయాలన్నారు. మామిడి, జామ, నిమ్మ, నారింజ, ఉసిరి, సీతాఫలం, ఆపిల్‌బేర్, దానిమ్మ, సపోటా, ఆయిల్ పాం, డ్రాగన్ ఫ్రూట్, కొబ్బరి తోటలను సాగు చేయడానికి ఈ నెల 31 లోపు దరఖాస్తు చేసుకోవాలన్నారు. మొక్కల కోసం గుంతలు తీయడం, మొక్కలు అందించడం, నిర్వహణ ఖర్చుల కింద ఉపాధి నిధుల నుంచి ఎస్సీ, ఎస్టీ రైతులకు వంద శాతం సబ్సిడీ, మిగతా వారికి 90 శాతం సబ్సిడీ వర్తిస్తుందన్నారు. గ్రామ సభలు నిర్వహించి రైతులకు అవగాహన కలిగించాలన్నారు. ఏఓ హరిప్రసాద్‌బాబు, హార్టీ కల్చర్ ఆఫీసర్ తిరుపతి,ఎంపీఓ ఆడెపు ప్రభాకర్, ఏపీఓ చంద్రకాంత్, ఈసీ శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

ఖానాపురంలో..

ఖానాపురం : గ్రామీణ ప్రాంత రైతులు పండ్ల తోటలు, ఆయిల్‌పాం సాగుకు ముందుకు రావాలని ఎంపీపీ వేములపల్లి ప్రకాశ్‌రావు సూచించారు. ఈ మేరకు మండల పరిషత్ కార్యాలయంలో ఈజీఎస్, వ్యవసాయశాఖ, పంచాయతీరాజ్ శాఖలతో శుక్రవారం సమీక్షా నిర్వహించారు. ఈనెల 31లోపు దరఖాస్తులు చేసుకోవాలని రైతులకు సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ కార్డు ఉన్న, పట్టా పాస్‌పుస్తకాలు ఉన్న రైతులు అర్హత కలిగిన వారు అన్నారు. ఎంపీడీఓ సుమనవాణి, ఆర్‌బీఎస్ మండల కన్వీనర్ వెంకట్‌రెడ్డి, జిల్లా సభ్యుడు పూర్ణచందర్‌రావు, ఏఓ శ్రీనివాస్, సర్పంచ్‌లు కవిత, చిరంజీవి, ప్రవీణ్‌కుమార్, ఎంపీటీసీలు సుబానీబీ, బాలు, ఏపీఓ సునీత, తదితరులు పాల్గొన్నారు.

దుండగులను కఠినంగా శిక్షించాలి



నర్సంపేట: ప్రధాని మోదీ దిష్టిబొమ్మ దహనం చేస్తున్న నాయకులు



చెన్నారావుపేటలో సీపీఐ(ఎంఎల్) నాయకులు..

నర్సంపేట : మణిపూర్‌లో మహిళలను నగ్నంగా ఊరేగించిన దుండగులను కఠినంగా శిక్షించాలని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యుడు కందికొండ రాజు, ఐద్వా జిల్లా కమిటీ సభ్యులు వజ్జంతి విజయ, డీవైఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యుడు కలకోటి అనిల్, ఎస్ఎఫ్ఐ పట్టణ కార్యదర్శి పైసా గణేష్ డిమాండ్ చేశారు. ఈ మేరకు పట్టణంలోని వరంగల్ రోడ్డు కూడలి వద్ద శుక్రవారం నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గిరిజన మహిళలను నగ్నంగా ఊరేగించి వారిపై లైంగిక దాడికి పాల్పడి ఇద్దరిని దారుణంగా హత్య చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. మహిళా సంఘం నాయకులు బిట్ర స్వప్న, ఉదయగిరి నాగమణి, తాళ్లపెల్లి ప్రవళిక, సీఐటీయూ నాయకులు నరసింహారావు, లావణ్య, రజిని, రజిత, సునీత, రవళి పాల్గొన్నారు.

ప్రధాని మోదీ బాధ్యత వహించాలి

మణిపూర్‌లో మహిళలపై జరిగిన భయంకర లైంగిక హింస, వేధింపులకు ప్రధాని మోదీ నైతిక బాధ్యత వహించాలని, మణిపూర్ సీఎం, కేంద్ర హోంమంత్రి రాజీనామా చేయాలి బీఎల్ఎఫ్ నియోజకవర్గ కన్వీనర్ వంగల రాగసుధ డిమాండ్ చేశారు. ఈ మేరకు పట్టణంలో ఎంసీపీఐ(యూ), బీఎల్ఎఫ్ ఆధ్వర్యంలో శుక్రవారం మోదీ దిష్టిబొమ్మ దహనం చేశారు. స్థానిక నాయకులు మహేష్, జమున, సదానందం, పద్మ, మల్లేష్, బిందు, రాజమ్మ, స్వామి, వీరన్న పాల్గొన్నారు.

మతోన్మాదానికి బలైన మణిపూర్

చెన్నారావుపేట : బీజేపీ మతోన్మాదానికి మణిపూర్ బలైందని సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా డివిజన్ కార్యదర్శి అడ్డూరి రాజు అన్నారు. ఈ మేరకు మండల కేంద్రంలో శుక్రవారం నిరసన కార్యక్రమం చేపట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశంలో మోదీ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఎక్కడ చూసిన మత ఘర్షణలు దళితులపై, మైనార్టీలపై దాడులు మహిళలపై అత్యాచారాలు వేధింపులు ఎక్కువయ్యాయని అన్నారు. ఐఎఫ్టీయు డివిజన్ నాయకుడు జవహర్‌లాల్, మనోహర్‌చారి, రాజేందర్, రాజు, కిరణ్, కృష్ణ, సంపత్, తదితరులు ఉన్నారు.



నర్సంపేటలో నిరసన తెలుపుతున్న విద్యార్థి, ప్రజా సంఘాల నాయకులు

ముంపు ప్రాంతాల్లో పర్యటన

నర్సంపేట : నర్సంపేట మున్సిపల్ ఇంజనీరింగ్ అధికారుల నిర్లక్ష్యం.. ప్రణాళిక లేకుండా డ్రెయినేజీల నిర్మాణం వల్ల పట్టణంలోని 16వ డివిజన్ ఎస్సీ కాలనీ, ఖానాపురం రోడ్డు ప్రాంతాల్లో నీరు చేరి చెరువులను తలపిస్తున్నాయని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ కన్వీనర్ తక్కళ్లపల్లి రవీందర్‌రావు, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్యగౌడ్, పట్టణ అధ్యక్షుడు బత్తిని రాజేందర్ అన్నారు. ఈ మేరకు పట్టణంలోని బాణాల ప్రసన్న ఆధ్వర్యంలో శుక్రవారం వరద ముంపు ప్రాంతాలను కాంగ్రెస్ పార్టీ నాయకులు సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మున్సిపల్ అధికారులు, అధికార పార్టీ నాయకులకు కమీషన్ల మీద ఉన్న సోయి అభివృద్ధి పనుల మీద లేదని, ఇంజనీరింగ్ విభాగం అధికారులు, అధికార పార్టీ నాయకులు, కాంట్రాక్టర్లు కుమ్మక్కై వాటాలు పంచుకుంటున్నారు తప్ప నిర్మాణం జరుగుతున్న సందర్భంలో వాటిపై దృష్టి సారించడం లేదన్నారు. నర్సంపేట పట్టణ అభివృద్ధికి రూ.50కోట్లు తెచ్చామని నాలుగు సంవత్సరాలుగా చెప్పుకుంటున్న బీఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు లోతట్టు ప్రాంతాల అభివృద్ధిపై నిర్లక్ష్యం వహిస్తున్నారన్నారు. ఇప్పటికైనా వరదనీరు, మురుగు నీరు నిలువకుండా అధికారులు చర్యలు చేపట్టి రీ కన్‌స్ట్రక్షన్ చేయాలని లేదా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ జిల్లా అధ్యక్షుడు ఓర్సు తిరుపతి, కౌన్సిలర్లు ఎలకంటి విజయ్‌కుమార్, ములుకల వినోదసాంబయ్య, మాజీ వైస్ ఎంపీపీ చింతల సాంబరెడ్డి, మాజీ ఎంపీటీసీ కాట ప్రభాకర్, ఓబీసీ జిల్లా ఉపాధ్యక్షుడు మెరుగు సాంబయ్య, పట్టణ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు పంబి వంశీకృష్ణ, వేముల సారంగంగౌడ్, నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి తుమ్మలపల్లి సందీప్, పట్టణ కార్యదర్శి నాంగపల్లి వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.



ఇళ్లలోకి చేరిన వర్షపు నీటిని పరిశీలిస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

కూలిన ఇళ్ల పరిశీలన

నర్సంపేట : నర్సంపేటలోని సర్వాపురం 4,5,16 వార్డుల పరిధిలో వర్షాలకు కూలిన, నీట మునిగిన ఇళ్లను శుక్రవారం బీఆర్ఎస్ నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు నాగెల్లి వెంకటనారాయణగౌడ్ వారికి ధైర్యం చెప్పారు. ప్రభుత్వం నుంచి ఆర్థిక సాయం అందేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ శీలం రాంబాబు, వేల్పుగొండ రాజు, పట్టణ ప్రధాన కార్యదర్శి వేణుముద్దల శ్రీధర్‌రెడ్డి, బీఆర్ఎస్‌కేవీ జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు, మాజీ కౌన్సిలర్, పట్టణ ప్రచార కార్యదర్శి మండల శ్రీనివాస్, నాయకులు శీలం సత్యనారాయణ, మున్సిపల్ సిబ్బంది, శ్రీనివాస్, బిల్ కలెక్టర్ నరేందర్, తదితరులు పాల్గొన్నారు.



సాయం అందజేస్తున్న వెంకటనారాయణగౌడ్

సంక్షిప్త సమాచారం

ఆవాస్ యోజనకు దరఖాస్తు చేసుకోవాలి



చెన్నారావుపేట : గ్రామీణ ఆవాస్ యోజన పథకానికి ప్రజలు దరఖాస్తు చేసుకోవాలని మండల కన్వీనర్ దామెరుప్పుల శేఖర్ అన్నారు. ఈ మేరకు మండల కేంద్రంలో శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా దరఖాస్తు పత్రాలను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పేదలకు డబుల్ బెడ్‌రూం ఇళ్లు అందించడానికి గ్రామీణ ఆవాస్ యోజన పథకంను ప్రవేశపెట్టిందన్నారు. కార్యక్రమంలో వనపర్తి మల్లయ్య, మామిడాల రమేష్, మేడి సుధాకర్, శ్రీను, అంగోత్ తిరుపతి, లచ్చ, మహేందర్, రాజు ఉన్నారు.

చికిత్స పొందుతున్న వ్యక్తి మృతి

ఖానాపురం : మండలంలోని అశోక్‌నగర్‌లో గ్రామానికి చెందిన వెంకన్న(50)పై పది రోజుల క్రితం ఇంటి వద్ద కోతులు దాడి చేశాయి. ఈ దాడిలో గాయపడిన వెంకన్నను చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందాడు. మృతుడికి భార్య, ముగ్గురు పిల్లలు ఉన్నారు.

పరామర్శ

నర్సంపేట : నర్సంపేటలోని మూడో వార్డుకు చెందిన మంచోజు పుష్పనీల శుక్రవారం అనారోగ్యంతో మృతి చెందారు. కాగా కాంగ్రెస్ పార్టీ నాయకులు పుష్పనీల మృతదేహంపై పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

రెయిన్ కవర్ల అందజేత



ఖానాపురం : మండలంలోని దబ్బీరుపేట వార్డు సభ్యుడు ధనసరి సురేష్ ఆధ్వర్యంలో శుక్రవారం నాట్లు వేస్తున్న కూలీలకు వర్షం నుంచి రక్షణగా రెయిన్ కవర్లను అందజేశారు. సీజనల్ వ్యాధులు రాకుండా గ్రామాల్లో ముందస్తుగా హెల్త్ క్యాంప్ ఏర్పాటు చేయాలని కోరారు. కార్యక్రమంలో మహిళా కూలీలు ఉన్నారు.

జీపీ ఆధీనంలో గేదెలు

ఖానాపురం : మండలంలోని చిలుకమ్మతండా గ్రామపంచాయతీ ఆధీనంలో ఆరు గేదెలు ఉన్నట్లు సర్పంచ్ వెంకన్న, పంచాయతీ కార్యదర్శి యుగేందర్ శుక్రవారం తెలిపారు. 15రోజుల లోపు యజమానులు వచ్చి తమ గేదెలు తీసుకెళ్లాలని, లేనిచో జీపీ తీర్మానం ప్రకారం వేలం వేయనున్నట్లు తెలిపారు.

విద్యుదాఘాతంతో గొర్రె మృతి

నల్లబెల్లి : మండలంలోని నాగరాజుపల్లికి చెందిన పిండి కొమురయ్య తనకున్న గొర్రెలను వ్యవసాయ పొలాల్లో మేపుతున్నాడు. ఈక్రమంలో శుక్రవారం విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ఎర్త్‌వైర్‌కు గొర్రె తగిలి అక్కడికక్కడే మృతి చెందింది. గొర్రె విలువ సుమారు రూ.12 వేలు ఉంటుందని బాధిత కుటుంబ సభ్యులు తెలిపారు. విషయం తెలుసుకున్న సర్పంచ్ గొనె శ్రీదేవి విద్యుత్, పశు వైద్యాధికారులతో ఫోన్‌లో మాట్లాడి బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని కోరారు.

ఖర్గే జన్మదిన వేడుకలు



నెక్కొండ : ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే జన్మదినం సందర్భంగా కాంగ్రెస్ నాయకులు కేక్‌ను కట్ చేసి వేడుకలు జరుపుకున్నారు. స్థానిక ఆర్అండ్‌బీ అతిథి గృహంలో జరిగిన వేడుకల్లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బక్కి అశోక్ మాట్లాడుతూ.. ఖర్గే మార్గనిర్దేశంలో పార్టీ కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలన్నారు. టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి పిలుపు మేరకు వరుసగా కురుస్తున్న వర్షాలతో విపత్కర పరిస్థితుల్లో ప్రజలకు పార్టీ శ్రేణులకు సంసిద్ధంగా ఉండాలని ఆయన సూచించారు.

సైడ్ డ్రెయినేజీ నిర్మించాలి



పర్వతగిరి : మండలంలోని కల్లెడ గ్రామ చౌరస్తా మెయిన్ రోడ్ బస్టాండ్ వద్ద ప్రధాన రహదారిపై వర్షపు నీరు నిలవడంతో గ్రామస్తులు, ప్రయాణికులకు ఇబ్బందులు పడుతున్నారు. గతంలో కల్లెడ గుడి పక్క నుంచి ఆకేరు వాగు వరకు కాల్వ తీస్తామని ప్రతిపాదనలు ఉన్న అమలు చేయడం లేదు. ఇరువైపులా డ్రెయినేజీ కాల్వలు నిర్మించకపోవడం నీటి నిల్వకు ప్రధాన కారణమని, ప్రజా ప్రతినిధులు, ఎమ్మెల్యేకు తెలిపిన సమస్య తీరకపోవడంతో గ్రామస్తులను ఇబ్బందులకు గురి చేస్తుంది.

ఇబ్బందులు పడాల్సి వస్తోంది:రాణాప్రతాప్, గ్రామస్తుడు

వర్షాకాలం వచ్చిందంటే చుట్టుపక్కల నుంచి వచ్చే నీరంతా చౌరస్తాకు చేరుకుని నాలుగు బాటల మధ్య నీరు నిల్వ ఉంటుంది. దీంతో ప్రయాణికులు, వాహనదారులు ఇబ్బందులకు గురవుతున్నారు.